జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


## ఖమ్మం

బుధవారం 12 మార్చి 2025 | మార్చి | 2025 | పేజీలు : 7




## సుప్రీంకోర్టు జడ్జిగా జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ బాధ్యతలు

. ప్రజా జ్యోతి



సుప్రీంకోర్టు నూతన జడ్జిగా జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. సుప్రీంకోర్టు కొలిజియం జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీను ఇటీవల సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో తాజాగా ఆయన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. ఈయన కలకత్తా జడ్జిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై సుప్రీంకోర్టు జడ్జిగా నియమితులయ్యారు.

## మహిళలు అర్థిక, సామాజిక స్వావలంబన కలిగి ఉంటే సర్వతోముఖాభివృద్ది సాధిస్తారు

# జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-మహిళలు డబ్బు అనే భయాన్ని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను విస్తరించుకోవాలి

-అనుకొని అతిథి గా గ్రామ మహిళ సమైఖ్య సమావేశానికి కలెక్టర్ హాజరు.. హర్షం వ్యక్తం చేసిన గ్రూపు సభ్యులు

-కేజి. సిరిపురం గ్రామ మహిళా సమైఖ్య సాధారణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

అధునిక ప్రపంచంలో పోటీతత్వం పెంచుకుంటూ మహిళల జీవితాలలో స్పష్టమైన మార్పు దిశగా ఖమ్మం జిల్లాలో అడుగులు పడుతున్నాయని, భవిష్యత్తులో మహిళా అభివృద్ధికి మరింత మెరుగ్గా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా సమైఖ్య సభ్యులకు సూచించారు. మంగళవారం కలెక్టర్, వైరా మండలం పర్యటనలో వుండగా, కేజీ. సిరిపురం గ్రామ మహిళా సమైఖ్య సాధారణ సమావేశం జరుగుతుందని తెలుసుకున్న కలెక్టర్ అనుకొని అతిథిగా సమావేశానికి హాజరయ్యారు. 23 మంది సంఘ సభ్యులున్న చిన్న సమావేశానికి కలెక్టర్ రావడంతో సమాఖ్య సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గ్రామం పరిస్థితి, అందుతున్న సేవలు, ఏవైనా సమస్యలు ఉన్నాయా, పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల పనితీరు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, గ్రామ కార్యదర్శి, అధికారుల పనితీరు, పర్యవేక్షణ, అంగన్వాడి కేంద్రం, త్రాగునీరు సరఫరా తదితర వివిధ అంశాలపై మహిళలతో వారి మధ్య కూర్చొని కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి పేదరికం అంటే డబ్బు లేకపోవడం కాదని, ఉన్న డబ్బును సరైన మార్గంలో ఉపయోగించుకొని మరింత అర్థికంగా ఎదగడం ముఖ్యమని తెలిపారు. మహిళలకు ఆర్థిక, సామాజిక స్వావలంబన కలిగి ఉంటే అన్ని రంగాలలో అభివద్ధికి బాటలు పడుతాయని వివరించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు పురోగతి సాధించి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, డబ్బు పై భయం పోవాలని, రకాల సందేహాలు, సమస్యలు ఉంటాయని వాటిని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలని అన్నారు.

వివరాలు 7 లో





## నూతన వధూవరులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వాదం

కూసుమంచి మార్చి 11 ప్రజా జ్యోతి

కూసుమంచి మండలంలోని గురువాయిగూడెం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకుడు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి – రమాదేవిల కుమార్తె నికిత రెడ్డి – రాకేష్ రెడ్డిల వివాహం ఇటీవల జరగగా, మంగళవారం రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువాయిగూడెం గ్రామంలోని సుధాకర్ రెడ్డి నివాసంలో నూతన వధువులను ఆశీర్వదించారు. అనంతరం ముఖ్యనాయకులతో కలిసి తేనేటి విందులో పాల్గొన్నారు. అనంతరం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలువున్నందున హైదరాబాద్ కు తిరుగుప్రాయణమయ్యారు. మంత్రి వెంట రాష్ట్ర ఇండస్ట్రీయల్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,జిల్లా నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి మండల కాంగ్రెస్ నాయకులు పెండ్రా అంజయ్య, బజ్జురు వెంకట్ రెడ్డి, సీడిసి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుమట్టె.గురవయ్య,భారీ వీరభద్రం,కూసుమంచి మాజీ సర్పంచ్ చెన్న మోహన్ రావు, మాజీ ఎంపిపిలు బానోత్ శ్రీనివాస్ నాయక్,జూకూరి గోపాల్ రావు, రామసహాయం బాలకృష్ణ రెడ్డి, ఎడవెల్లి ముత్తయ్య,తిరుమలాయ పాలెం మాజీ ఎంపిపి బోడా మంగీలాల్, సెట్ రామ్ నాయక్, రమేష్ రెడ్డి,బానోత్ సత్యం,కొండా మహిపాల్



## దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య కాలేజీలపై ఐటీ సోదాలు

మార్చి 11 ప్రజా జ్యోతి

ఏపీ, తెలంగాణతో పాటు ఢిల్లీ, ముంబై, బెంగళూరు చెన్నైలో సోదాలు

హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థలు

పెద్ద మొత్తంలో అక్రమ లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు గుర్తింపు ?

విద్యార్థుల నుంచి నగదు రూపంలో డబ్బులు తీసుకొని ట్యాక్స్ చెల్లించకుండా ఎగవేసినట్లు ఆరోపణలు

విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా సాఫ్ట్వేర్ తయారు చేసుకొని లావాదేవీలు?

ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ కోసం మరో సాఫ్ట్వేర్ ఏర్పాటు చేసుకున్న శ్రీ చైతన్య ?

మాదాపూర్ లోని శ్రీ చైతన్య కాలేజ్ హెడ్ క్వార్టర్స్ లో కొనసాగుతున్న సోదాలు

# రేణుకా చౌదరిని కలిసిన సింగరేణి మండల నాయకులు

**కారేపల్లి, మార్చి 11, ప్రజా జ్యోతి:**

కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యులు శ్రీమతి గారపాటి రేణుక చౌదరి ని హైదరాబాద్ లో మంగళవారం ఆమె నివాసంలో సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి మండల అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి, పార్టీ అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది , గ్రామాలలో సిసి రోడ్లకు రాజ్యసభ నిధులు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు, కాంగ్రెస్ పార్టీలో పూర్వం నుండి కష్ట నష్టాన్ని భరించి పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను గుర్తింపు నివ్వాలని రాబోవే కాలంలో పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపునిచ్చి పార్టీ పదవులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ భాద్రునాయక్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, ఐ ఎన్ టి యు సి నాయకులు లావుడియా ఈరియా నాయక్, సీనియర్ పార్టీ



నాయకులు గూగులోతు బిక్కులాల్, పార్టీ నాయకులు పులసంబద్రం, వాంకుడోత్ సక్రు నాయక్, గూగులోత్ వీరన్న, గుగ్గులోతు రమేష్, లకావత్ కుమార్, తేజావత్ దనరాజ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష

**కారేపల్లి, మార్చి 11, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు మంగళవారం నిరవధిక నిరాహార దీక్ష చేశారు. ఈ నిరవధిక నిరాహార దీక్షలను ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆదేర్ల రాములు, ఆదేర్ల రామారావు , కేశగాని బాలకృష్ణ నిరవధిక నిరాహార దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు నాగేంద్రబాబు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏ బి సి డి లు గా రిజర్వేషన్ కొనసాగించాలని, మంత్రివర్గంలో మాదిగలకు చోటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ సీనియర్ నాయకులు రాములు, రామారావు, శ్రీను, నాగరాజు ,బాబు, అనిల్, అనంత్, వెంకన్న, శివ, నాగేశ్వరరావు, శ్రీకాంత్, ఎలగాడి ఉపేందర్,



కాంపాటి రవి, దామెర్ల నాగరాజు, ఆదేర్ల బాలకృష్ణ, ఆదేర్ల నాగరాజు, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు తురక నారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# అన్నం సేవా ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం









## - అన్నం పరబ్రహ్మ స్వరూపిణి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

కడవెండిచక్రధర్, హాసిక ల వివాహ మహోత్సవం సందర్భంగా మంగళవారం డాక్టర్ అన్నం సేవా ఫౌండేషన్ అనాధల ఆశ్రమంలో ఉన్న 250 మందికి మూడు పూటలు ఉదయం , మధ్యాహ్నం , రాత్రి స్వయంగా ఇంటి దగ్గర వండి పెళ్లి భోజనం విందు తెచ్చి అందరికీ స్వయంగా వడ్డించడం జరిగింది . ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్నం శ్రీనివాసరావు , శబరి , ప్రముఖ సామాజికవేత్త కడవెండి వేణుగోపాల్ , అరుణకుమారి , నూనె.శశి కుమార్ , జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు .

## గంగమ్మ తల్లి గుడి ప్రహరీ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన.మండే పూడి వెంకటయ్య



**కారేపల్లి, మార్చి 11, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల కేంద్రమైన సింగరేణి గ్రామంలో గంగమ్మ తల్లి గుడికి ప్రహరి గోడ నిర్మాణానికి ప్రముఖ వ్యాపారవేత్త మండేపుడి వెంకటయ్య యాభై వేల రూపాయలు మంగళవారం గుడి నిర్వాహక కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మండేపూడి వెంకటయ్య మాట్లాడుతూ చెరువు ఒడ్డున ఆహ్లాదకర వాతావరణం లో గుడి నిర్మాణం చేపట్టడం శుభకరం అని అన్నారు. గంగమ్మ దేవాలయ నిర్మాణానికి దాతలు ఆర్థిక సహాయం చేసి భక్తి భావం చాటుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతి రావు, మేకల మల్లయ్య, యర్నాగి ముత్తయ్య, పాలిక కోటయ్య, తోకల సాయి, ఇమ్మడి సీతారాములు, చెవుల లక్ష్మి నారాయణ, తోగార శ్రీను, అదేర్ల రామారావు, జలగం ఉపేందర్, జంగా మదు, మేకల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ముదిగొండ మండలం వెంకటాపురంలో కట్ల రంగమ్మ,ఇటీవల మృతి చెందిన కుటుంబాన్ని, మేడేపల్లిలో సామినేని హరి ప్రసాద్ భార్య చనిపో ఆ రెండు కుటుంబాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించి చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ దాతృత్వం



**కల్లూరు మార్చి 11(ప్రజా జ్యోతి):**
చిన్న కోరుకొండి గ్రామానికి చెందిన నామ అంజయ్య ఇటీవల హార్ట్ ప్రాబ్లం వల్ల చనిపోవడం జరిగింది. అంజయ్యకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.చిన్న కుమార్తె నామ పవిత్ర కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతుండగా వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ దాతృత్వంతో ముందుకొచ్చి చిన్నకోరుకొండి అంజయ్య కుటుంబానికి కొంత ఆర్థిక సహాయముతో పాటు 25 కేజీల రైస్ బ్యాగును కమిటీ అధ్యక్షులు కొలికపోగు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ కార్యదర్శి పి.బాబురావు, కోశాధికారి మరీదు లాలు కమిటీ సభ్యులు బూరుగు నగేష్ ఖమ్మంపాటి ప్రకాష్ మరసకట్ల కిషోర్ కంచిపోగు నరసింహారావు తేళ్లూరి జయదీప్ కట్టుకూరి నిర్మల మేకల మధుప్రియ మేరుగు శ్రీనివాసరావు జంగం జయరాజు ఎం రామారావు ఏ కిరణ్ కే అప్పారావు హనుమంతరావు జి సురేష్ చిన్న కోరుకొండ గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**నేలకొండపల్లి మార్చి 11 ప్రజా జ్యోతి**
నేలకొండపల్లి మండలం చెరువుమాధారం గ్రామంలో రాజారాంపేట సహాకార సంఘం కిసాన్ సేవ కింద పెట్రోల్ బంక్ ను రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ మువ్వా విజయ్ బాబు,డిఈఒ గంగాధర్,సిఈఒ వెంకటాద్రి, రాజారాం పేట సోసైటీ చైర్మన్ ధీరావత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన మట్టా





**కల్లూరు మార్చి 11(ప్రజా జ్యోతి)**



మండల పరిధిలోని కొత్త యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ నాయకులు బత్తుల రాము తల్లి బత్తుల సత్యవతికి ఇటీవల మోకాలకు ఆపరేషన్ జరగగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ ఆమెని తన గృహంలో పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పోట్రు అర్జున్ రావు తండ్రి పోట్రు భద్రయ్య ఇటీవల అనారోగ్యానికి గురవగా వారి నివాసంలో పరామర్శించి ఇరువురు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా చెన్నూరు గ్రామానికి చెందిన సంగెపు నాగరాజు ప్రియాంకల కుమార్తె రాహిత్య అన్నప్రాసన వేడుకలో డాక్టర్ మట్టా పాల్గొని పాపని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కల్లూరు కెన్ డెవలప్మెంట్ చైర్మన్ కాస్తాల నరేంద్ర,మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు,కెవి,పెద్దబోయిన శ్రీనివాసరావు,తోట సుబ్బారావు,బత్తుల రాము,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం అంబేద్కర్ నగర్ వాసుల సమస్యలపై రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలి

# పొంగులేటి సుధాకర్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**





కిష్టారం గ్రామంలోని అంబేద్కర్ నగర్ వాసులు సింగరేణి డామేజ్ సైలో బంకర్ కారణంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ గ్రామానికి అతి సమీపంలో నిర్మించిన ఈ సైలో బంకర్ నుండి వెలువడే దుమ్ము, ధూళి ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ప్రభుత్వం ఇప్పటి వరకు ఈ సమస్యపై స్పందించకపోవడం దురదృష్టకరం. ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల సహ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. గత 15 ఏళ్లుగా సింగరేణిలో నియామకాలు, కాంట్రాక్టలు, నిధుల వినియోగం వంటి అంశాలపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరిపించాలని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ని కోరారు. ఈ సమస్యను ఇప్పటికే కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, దృష్టికి తీసుకెళ్లామని, బాధితుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు బీజేపీ వెంట ఉంటుందని త్వరలోనే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ని సైతం ఆశ్రయిస్తామని ఆయన స్పష్టం చేశారు. రేపు జరగనున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బీజేపీ ఎమ్మెల్యేలు ఈ అంశాన్ని ప్రస్తావించనున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే బాధితుల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కిష్టారం ప్రజలు తీవ్ర ఆవేదనతో రైలు పట్టాలపై కూర్చుని బొగ్గు రైళ్లను అడ్డుకునే స్థాయికి వెళ్లినా, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం విడ్డూరమన్నారు. తక్షణమే యుద్ధప్రాతిపదికన పునరావాసం కల్పించి, ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని పొంగులేటి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# కూసుమంచి సంత

## సమస్యలను పరిష్కరించాలి

**-బీసీ సంఘం పాలేరు ఇంచార్జీ పోశం నాగార్జున.**



కూసుమంచి మార్చి 11 ప్రజా జ్యోతి

ప్రతీ సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో నిర్వహించే వారాంతపు సంత సమస్యలకు నిలయంగా మారిందని తెలంగాణ బీసీ సంఘం పాలేరు డివిజన్ ఇంచార్జీ పోశం నాగార్జున్ విమర్శించారు. మండల కేంద్రానికి వివిధ సమస్యపై అన్ని గ్రామాల ప్రజలు వందలాది మంది ప్రతీ రోజు వస్తూ,పోతూ ఉంటారని సోమవారం మరీ ఎక్కువ మంది రాకపోకలు సాగిస్తారని,సంత నిర్వహణతో శివాలయం రోడ్డులో విపరీతమైన రద్దీ ఏర్పడి నడిచి వెళ్లే ప్రజలు వాహనదారులు అనేక రకాల ఇబ్బంది పడుతున్నారని ఆవేదన చెందారు.గ్రామ పంచాయితీకి కూసుమంచిలో లక్షల రూ. ఆదాయం వస్తున్నా, సంత కాంట్రాక్టర్లు లక్షలాది రూ. సంపాదిస్తున్నా సంత కోసం సరైన స్థలం, మౌళిక వసతులు కల్పించుటలో విఫలం చెందారని విమర్శించారు.మండల స్థాయి అధికారులు ఇక్కడే అనేక శాఖలలో విధులు నిర్వర్తిస్తున్నా ఈ సమస్యను పోలీసు శాఖా పరిధిలోనిది అన్నట్లుగా వ్యవహారిస్తున్నారని ఆగ్రహించారు.ఈ రద్దీ మూలంగా అంబులెన్సు సైతం వెళ్లే మార్గం లేక అత్యవసరమైన క్షతగాత్రులు సైతం అనేక విధాలుగా ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా మండల అధికారులు శివాలయం మార్గంలో సంతను నిలుపుదల చేసి ప్రత్యామ్నాయ మార్గం అలోచించి వేరే ప్రదేశంలో ప్రజలకు అందుగుబాటులో ఉండే విధంగా సంత స్థలాన్ని ప్రజలు అందించాలని కోరారు. ఈ సమస్యపై మంగళవారం స్థానిక రెవిన్యూ కార్యాలంలో తాశీల్దార్ కరుణ శ్రీని కలిసి వినతిపత్రాని అందజేశారు.వెంటనే స్పందించి తాశీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దుష్టికి తీసుకెళ్లి త్వరలోనే సంత సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంఘం పాలేరు ఇంచార్జ్ పోశం నాగార్జున, కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి శీలం రవి, రెడ్డ బోయిన పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ కమ్యూనిస్టు యోధుడు ప్రతిఘటన పోరాట సారధి

-కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న)
-సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ
-కామ్రేడ్ పిపి, కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు
-ప్రతిఘటన పోరాట యోధుడు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి,
-రాష్ట్ర విభజన తరువాత తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ రాయల సుభాష్
చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభ మార్చి 11న( మంగళవారం) కామ్రేడ్ ఆవునూరి మధు అధ్యక్షతన భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించారు.









ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ముందుగా ఖమ్మం నగరంలోని జిల్లా పరిషత్ సెంటర్ నుండి ప్రారంభమైన ప్రజా ప్రదర్శన వైరా రోడ్డుమీదుగా పాత బస్టాండ్, రిక్కబజార్ హై స్కూల్ గ్రౌండ్ మయూరి సెంటర్ మీదుగా భక్తరామదాసు కళాక్షేత్రంకు చేరుకున్నది. ప్రజా ప్రదర్శన అగ్రభాగాన సిపిఐ(ఎంఎల్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ , తెలంగాణ అధికార ప్రతినిధి ఎస్ వెంకటేశ్వరరావు, ఏఐకేఎంఎస్ అధ్యక్షులు వి కోటేశ్వరావు, ఐఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్, గౌని ఐలయ్య, బండార ఐలయ్య, పి ఓ డబ్ల్యు ఝాన్సీ, మంగ తదితరులు నాయకత్వం వహించారు. అనంతరం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన సభలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ మాట్లాడుతూలి సూక్ష్మస్థాయిలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కి చెందినవాడు. అలాంటి విప్లవకారుడి వర్ధంతి సభ జరిపి హక్కు మా పార్టీకి తప్ప మరెవరికి లేదనడం, అనవసర చర్చ చేయడం మాస్ లైన్ పార్టీకి తగదని హితవు చెప్పారు. విద్యార్థిగా ఉన్నప్పుడే విప్లవోద్యమంలో ఆకర్షింపబడిన కామ్రేడ్ రవన్న ప్రతిఘటన పోరాట పంధాని విశ్వసించి అమలు జరిపాడు. ఆచరణలో సరైన గుణపాఠాలు తీసుకుంటూ గోదావరిలోయ ప్రాంతంలో ఉద్యమాన్ని నిర్మించడమే కాదు, రాష్ట్ర ఉద్యమానికి నాయకత్వం వహించాడు. కేంద్ర కమిటీ సభ్యులుగా పనిచేశారు. కామ్రేడ్ రవన్న మరణించిన ఆరు సంవత్సరాల తర్వాత ఏర్పడిన మస్ లైన్ వారికి రాష్ట్ర కార్యదర్శి ఎలా అవుతారని ప్రశ్నించారు. రాజకీయాలలో రాజకీయ విలువలు, నైతిక విలువలు, సంస్థ గత విలువలు నిర్మాణ విలువలు ఉంటాయని కూడా తెలియని విధంగా మాట్లాడటం మాస్ లైన్ కే చెల్లింది. 1980 నుండి రవన్న కొన్ని విధానపరమైన తీవ్ర భేదాభిప్రాయాలు ఉన్నాయని, రాజకీయ వారసత్వాన్ని మేమే కొనసాగిస్తున్నామని మాస్ లైన్ వక్రీకరణకు, అబద్దాలకు అసత్యలకు దుర్మార్గానికి వడికట్టడం ఏ ప్రయోజనం కోసం అని ప్రశ్నించారు. గత విషయాలు బయటపెట్టి తమ సంకుచితత్వాన్ని బయటపెట్టుకున్నారని, ఇటీవల ఎన్నికలలో తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలకు రాజకీయ ప్రతినిధులుగా, రాజ్య ప్రతినిధులుగా అనుభవించడం కాంగ్రెస్కు ఓట్లు వేయించడం వీరి విధానానికి కామ్రేడ్ రవన్న ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించే వారు కాదని వారు అన్నారు. షరతులతో కూడిన మద్దతు కాదు, విమర్శినాత్మక మద్దతూ కాదు. ఇలాంటి మాస్ లైన్ మా పార్టీపై మా నాయకత్వంపై బురద జల్లే ప్రయత్నాలను ఇకనైనా కట్టి పెట్టాలన్నారు. నేటికి రాజకీయ ప్రాముఖ్యత ఆచరణ చేసేందుకు నాయకత్వం శ్రేణులు ముందుకు సాగాలన్నారు.సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ అధికార ప్రతినిధి కామ్రేడ్ సాదినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ సభలో చాలామందికి కామ్రేడ్ రవన్నకు తెలిసిన వారే ఉన్నారని, నేటి ప్రపంచవ్యాప్తంగా మితవాద శక్తులు తీవ్రవాదం శక్తులు అధికారం చేపడుతున్నాయని, ట్రంపు మరోసారి అధ్యక్షులు ఎన్నికైన తర్వాత పరిణామాలు శరవేగంగా మారుతున్న స్థితిలో శ్రామిక వర్గం పైన, కార్మిక వర్గం పైన తీవ్రతరమవుతున్నాయి. దేశంలోని ఆదివాసీల పైన యుద్ధం సాగిస్తుంది. దీన్ని వ్యతిరేకిస్తూ ఆదివాసీలు పోరాడుతున్నారు. నక్సలిజాన్ని అంతమొందిస్తామని కేంద్రం ప్రభుత్వం ప్రకటిస్తుంది. మధ్య భారతంలో వైమానిక దాడులు చేస్తున్నారు. ప్రజలను సంఘటిత పరుస్తూ సమరశీలశక్తుల ఉద్యమాలను, ప్రజల హక్కులు కాపాడుకోవడానికి సమరశీల శక్తులను ఐక్యత నేటి అవసరం అన్నారు.ఈ సభలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వి కోటేశ్వరరావు, అరుణోదయ నాగన్న, గౌని ఐలయ్య, డేవిడ్ కుమార్ ,బండారు ఐలయ్య, విప్లవ కుమార్, గౌని నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, కోలా లక్ష్మీనారాయణ, జజ్జుర్ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తులకు ఎల్లవేళలా అండగా ఉంటా





**-అనారోగ్య బాధితులకు 30వేలు నగదు అందజేత..**

**-కాంగ్రెస్ నేత నారపోగు వెంకట్..**

**తల్లాడ, మార్చి 11 (ప్రజా జ్యోతి న్యూస్):**

గ్రామంలో అట్టడుగు వర్గాల వారికి, అనారోగ్యంగా ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నేత నారపోగు వెంకట్ మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మంగళవారం తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలకు మాజీ సర్పంచ్ వెంకట్ 30 వేల ఆర్థిక సాయం అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వంకాయల పుల్లయ్యకు 10వేలు, పగిడిపల్లి చిన్న జేమ్స్ 10వేలు, గొల్లమందల ఏసోబు మనవడుకు 5వేలు, ఇస్నపల్లి బుక్కయ్యకు 5వేలు చొప్పున అందించారు. గ్రామస్తులందరితో కలిసి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ బాగోగులు తెలుసుకొని వారికి ఆర్థిక సాయం అందించారు. గ్రామం మాజీ సర్పంచిగా గ్రామస్తులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. తాను హైదరాబాదులో ఉంటున్నప్పటికీ గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల వారిని ఆదుకుంటున్నట్లు తెలిపారు. నగదును అందించిన వెంకట్ కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతనంగా ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన

# ఇనుగుర్తి శ్రీనివాసాచారి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

మంగళవారం సత్తుపల్లి డివిజన్లో జరుగుతున్న విద్యుత్తు సరఫరా పరిస్థితిని 132/33కేవీ సబ్ స్టేషన్లు పెనుబల్లి గంగారం, 33/11కె వి సబ్ స్టేషన్ పెనుబల్లి ,సత్తుపల్లి, గంగారం..కొత్తగా నిర్మాణంలో ఉన్న 33కేవీ ప్రత్యామ్నాయ లైన్ ను పరిశీలించారు. వేంసూరు మండలం లింగపాలెం లో విద్యుత్ శాఖ పొలం బాటలో పాల్గొన్నారు. సత్తుపల్లి డివిజన్ స్టాప్ తో వివిధ పనులను సమీక్షించారు.ఎల్ రాములు డి ఈ సత్తుపల్లి ఉన్నారు.




# నారాయణ జమ్మిబండ స్కూల్ లో లెడ్ కాన్ఫరెన్స్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జమ్మిబండ నారాయణ పాఠశాల లో నర్సరీ పిపి1 , పిపి2 క్లాసులకు లెడ్ కాన్ఫరెన్స్ ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా ఖమ్మం 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ విచ్చేసి తిలకించి పిల్లల్ని కొనియాడారు . పిల్లలు సెంట్రల్ ఆఫీస్ టి.ఎల్.ఎం లు చాలా చక్కగా తల్లితండ్రులకు వివరించారు . అన్ని నెలల యాక్టివిటీస్ తల్లితండ్రులకు వివరించారు . సంవత్సరం మొత్తం జరిగిన యాక్టివిటీస్ మరియు బోధనాంశాలు చూపరులకు చూపడం జరిగింది . ఈ కార్యక్రమం ఏజీఎం రాంకీ ఆధ్వర్యం లో జరిగింది . ఈ కార్యక్రమం లో ఆర్ ఐ క్రాంతి , కో ఆర్డినేటర్ లు ప్రవీణ్ , వినోద , నీలిమ ఏవో నరసింహా రావు పాల్గొన్నారు .



# విద్యుత్ సమస్య పరిష్కారం

**-హర్షం వ్యక్తం చేస్తున్న తుర్కగూడెం ప్రజలు.**

**-అవసరమైనచోట విద్యుత్ స్తంభాల ఏర్పాటు**

**-సిసి రోడ్లు, తాగునీటి సమస్య పరిష్కారం**

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రుణపడి ఉంటాం.**

**-కన్నేబోయిన నరేష్ యాదవ్**







**కూసుమంచి మార్చి 11 ప్రజా జ్యోతి**

అనేక దశాబ్దాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తుర్కగూడెం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో అబివృద్ధి పథంలో దూసుకుపోతుంది. ఖమ్మం జిల్లా కుసుమంచి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న తుర్కగూడెం దశాబ్దాల కాలంగా అభివృద్ధికి మాత్రం మైళ్లదూరంలో ఉండగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా పాలనలో స్థానిక ఎమ్మెల్యే అయిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చోరవతో గ్రామంలో సిసి రోడ్లు, తాగునీటి సమస్య, విద్యుత్ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నేబోయిన నరేష్ యాదవ్ గ్రామంలోని సమస్యలను ఎప్పటికప్పుడు మంత్రికి, కూసుమంచి క్యాంపు ఇంచార్జి దృష్టికి తీసుకుపోవడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి సంబంధిత అధికారులకు సమస్యలను తెలియజేయడం, స్థానిక నాయకుడు కన్నబోయిన నరేష్ యాదవ్ సహకారంతో కావలసిన ఏర్పాట్లు చేయడంతో తుర్కగూడెంలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సిసి రోడ్లు, తాగునీటి సమస్య, విద్యుత్ సమస్యలకు పరిష్కారం లభించింది. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ అనతి కాలంలోనే గ్రామంలో ఉన్న సమస్యలను ఒకటొకటిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా పనిచేస్తున్న స్థానిక నాయకుడు కన్నెబోయిన నరేష్ యాదవ్ ను గ్రామ ప్రజలు అభినందిస్తూ, సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

# బైక్‌ను ఢీ కొట్టిన ట్రాక్టర్ యువకుడు మృతి



**తిరుమలాయపాలెం, మార్చి 11, ప్రజా జ్యోతి :**

ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన తిరుమలాయపాలెం మండలం ఏనేకుంట తండా గ్రామ శివారు లో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పనిమీద బైక్‌పై బయటకు వెళ్లిన తిరుమలాయపాలెం మండలం ఏనెకుంట తండాకు చెందిన సోములు నాయక్ (30) మృతుడికి భార్య సునీత, 45 రోజుల బాబు ఉన్నారు, తిరుమలాయపాలెం మండలం ఏనెకుంట తండా చెందిన కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ ఎదురుగా వచ్చి ఢీకొట్టిండం తో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తిరుమలాయపాలెం అదనపు ఎస్సై రామలింగారెడ్డి వెల్లడించారు.

# నేలకొండపల్లి మార్కెట్ డైరెక్టర్ పెళ్ళి రోజు వేడుకలు





**కూసుమంచి మార్చి 11 ప్రజా జ్యోతి**

కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్-ఉపేంద్రమ్మ దంపతులు పెళ్ళి రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేయగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, బెజవాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ఆలయ చైర్మన్ మేకల హనుమంతరావు







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

పదవ డివిజన్ చైతన్య నగర్ ఎన్.టి.ఆర్ బైపాస్ రోడ్ లో నూతనంగా నిర్మించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కేరళ నుంచి విచ్చేసిన తంత్రివర్యులు బ్రహ్మశ్రీ తక్కే కోరమంగళం దామోదరన్ నంబూత్రి, పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ పాకతిల్లం నారాయణన్ నంబూత్రి గారి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఆచార్యవరణం, పుణ్యాహవాచనం కార్యక్రమాలతో ప్రారంభించినట్లు ఆలయ చైర్మన్ మేకల హనుమంతరావు తెలిపారు. ప్రతిష్టా కార్యక్రమాల్లో భాగంగా బింబ పరిగ్రహం, క్షేత్ర పరిగ్రహం, వాస్తుబలి, వాస్తు హెూమం, రాక్షోఘ్న హెూమం, వాస్తు కలశపూజ మరియు ప్రసాద శుద్ధి కార్యక్రమాలను కేరళ నుంచి విచ్చేసిన 21 మంది పూజారులు తాంత్రిక పద్ధతులతో నిర్వహించారు. మంగళవారం ఉదయం ఐదున్నర గంటలకు మహాగణపతి హెూమం, శాంతి హెూమం, ప్రాయశ్చిత్త హెూమం, ఐకమత్య సూక్త హెూమం భక్తులకు కనులవిందుగా ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఆలయ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాల్లో చైర్మన్ మేకల హనుమంతరావు తో పాటు సభ్యులు అట్లూరి మధు, టి వి పుల్లంరాజు, సరిపుడి నాగేశ్వరరావు, మహేశ్వరం శ్రీధర్ బాబు గురుస్వాములదంపతులు కంకణాలు ధరించి స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమలలో పాల్గొంటున్నారు. దేవాలయంలో ప్రతిష్టించే అయ్యప్ప స్వామి వారి పంచలోహ విగ్రహం చైర్మన్ మేకల హనుమంతరావు కుటుంబ సభ్యులు, విఘ్నేశ్వర స్వామి వారి విగ్రహం పొన్నం వీర వసంత కుమార్ కుటుంబ సభ్యులు, నాగరాజ స్వామి విగ్రహం పదవ డివిజన్ కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు కుటుంబ సభ్యులు, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహం టి. వి. పుల్లంరాజు కుటుంబ సభ్యులు, మాలికాపురత్తమ్మ అమ్మవారి విగ్రహం, 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపుడి రమా సతీష్ తండ్రి బాబురావు కుటుంబ సభ్యులు, సర్ప స్వామి కడుత స్వామి మరియు ద్వారపాలకుల విగ్రహాలు అట్లూరి మధు కుటుంబ సభ్యులు సమర్పించినట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం కార్యక్రమాల్లో భాగంగా ఆలయం లో ప్రతిష్ట ప్రతిష్టించనున్న విగ్రహాలను జలాధివాసంలో ఉంచి బింబశుద్ధి కలశ పూజలు నిర్వహించారు. అనంతరం అంగరంగ వైభవంగా భగవతి సేవ ( అమ్మవారి పూజ) కార్యక్రమం కనులవిందుగా నిర్వహించారు. ఈరోజు కార్యక్రమాలలో 10వ డివిజన్ కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు, 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపుడి రమా సతీష్, సభ్యులు పొన్నం వీర వసంత కుమార్, ఆలస్యం నారాయణరావు, వెంపటి సత్యనారాయణ, వేజెండ్ల రవీంద్రబాబు, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేసిన పోలీసులు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

A1. రాయపాటి వెంకయ్య ఏ వెంకటేష్ ఏ వెంకన్న ఏ దొంగల వెంకన్న ఏ రెడ్డి: ఇతనిపై మొత్తం 30 కేసులు కలవు. తెలంగాణా రాష్ట్రం లో 19 కేసులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో -4 కేసులు, కర్ణాటక రాష్ట్రంలో 4 కేసులు, తమిళనాడు రాష్ట్రంలో- 3 కేసులు, కేరళ రాష్ట్రంలో- 1 కేసు కలవు. వాటిలో హత్య కేసులు -1, రాబరీ కేసు-1, దొంగతనం కేసులు- 28 కేసులు కలవు. A2. షేక్ నాగుల్ మీరా: ఇతనిపై మొత్తం 10 కేసులు కలవు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో -9 కేసులు, కర్ణాటక రాష్ట్రంలో ఒక కేసు వాటిలో హత్య కేసులు -రెండు రాబరీ కేసు-రెండు, స్నాచింగ్, దొంగతనం కేసులు- ఆరు, కేసులు కలవు. A3. ముత్తు ఏ ముత్తురాజ మురుగేషన్: ఇతనిపై మొత్తం 11 కేసులు కలవు. తమిళనాడు రాష్ట్రంలో- 10 కేసులు, కర్ణాటక రాష్ట్రంలో- 1 కేసు కలవు. వాటిలో హత్య కేసు -1, దొంగతనం కేసులు- 8, కొట్లాట కేసు -1 కలవు. ఏ విజయ్ ఏ విజయ్ కుమార్: ఇతనిపై మొత్తం 4 కేసులు కలవు. తమిళనాడు రాష్ట్రంలో - 4 కేసులు. వాటిలో హత్య కేసు -1, దొంగతనం కేసు- 1 కేసు, అటెంప్ట్ టు మర్డర్ కేసు -1, కొట్లాట కేసు-1 కేసులు కలవు. నలుగురు వైరా లో నేరము చేసిన తరువాత మరలా కర్ణాటక రాష్ట్రంలో చెల్లాకేరు సమీపంలో మరియొక ఇంట్లో కూడా బంగారు ఆభరణాలు దొంగలించారు. అట్టి రెండు కేసుల్లో దొంగల నుంచి స్వాదీనం చేసుకున్న సొత్తు వివరాలు ఈ క్రింది విధంగా కలవు.




**వైరా కేసులో స్వాధీన పరుచుకున్న సొత్తు వివరాలు**




బంగారు లక్ష్మీకాసుల హారం- 1
46 గ్రాములు బంగారు చెవి జూకాలు- 1 జత
8 గ్రాములు3 గ్రాములు బంగారు చెవి దిద్దులు- 1 జత
25.26 గ్రాములు బంగారు గాజులు- 2
23.23 గ్రాములు బంగారు గొలుసు- 1గ్రాములు బంగారు చెవి దిద్దులు- 1 జత 3.74 గ్రాములు
వస్తువుల విలువ మొత్తం సుమారుగా

# మహిళలు ఆర్థిక, సామాజిక స్వావలంబన కలిగి ఉంటే సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారు

# జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-మొదటిపేజీ తరువాయి

మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అనే ఆలోచన నిరంతరం ఉండాలని, మనకు సరిపోతుంది అనే భావన ఉండవద్దని, చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి ఎదిగిన అనేక సందర్భాలు మన ముందు సాక్ష్యంగా ఉన్నాయని గుర్తు చేశారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్, మిల్క్ పార్లర్, పాడి పశువుల యూనిట్ లు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, మైక్రో ఎంటర్ ప్రైజెస్, క్యాంటీన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహిళలతో తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు మాల్స్ కు దీటుగా ఖమ్మం నగరంలో వైరా రోడ్ నందు ఖమ్మం మహిళా మార్ట్ ను ఆకర్షణీయంగా, అధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళ సహాయక సంఘాలు, చిరు వ్యాపారులకు తోడుగా ఉంటూ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ స్త్రీ టీ క్యాంటీన్ మంజూరు చేసి నిర్వాకులకు వ్యాపారంలో తోడుగా అధికారులు ఉంటున్నారని అన్నారు. యూనిట్ కేటాయించాక ఏ మేరకు లాభాలు ఉంటాయనే అంశంతో పాటు వాటి నిర్వహణ, లాభాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశ్యంతో స్త్రీ టీ క్యాంటీన్లు ఖమ్మం బ్రాండ్ ఉండే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం తరపున యూనిట్ గ్రౌండ్ చేసి, స్థల గుర్తింపు, ఏమేం అమ్మాలి, నాణ్యతపై క్షుణ్ణంగా చర్చించి , శిక్షణ ఇప్పించాకే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే సూచనలు, అనుభవాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తుమని అన్నారు.మహిళలు వ్యాపార నిర్వహణ లో పంచసూత్రాలను పాటిస్తూ ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీకు, మేము ప్రభుత్వం, అధికారులు అండగా ఉంటూ, కావల్సిన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# "ప్రశాంతి"లో అత్యంత అరుదైన శస్త్రచికిత్స

# 6 గంటల ఆపరేషన్తో మహిళ ప్రాణాన్ని కాపాడిన వైద్య బృందం








**-పునర్జన్మనిచ్చిన ప్రశాంతి హాస్పిటల్**
**-ఆసుపత్రి రుణం ఎప్పటికీ తీర్చుకోలేను**
**- పేషంట్ షేక్ నజీమా**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నాకు పునర్జన్మనిచ్చిందని, బ్రతకను అనుకున్న నాకు ఎంతో కష్టపడి ఆపరేషన్ చేసి నన్ను బ్రతికించిన డాక్టర్ ల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని పేషెంట్ షేక్ నజీమా భావోద్వేగంతో తెలిపింది. ఖమ్మం నగరంలోని ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రాణాపాయస్థితిలో ఉన్న ఓ మహిళకు అరుదైన శస్త్రచికిత్స చేసి ప్రాణాలు కాపాడిన సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి వైద్యులు యం.డి జనరల్ మెడిసిన్ డాక్టర్ కేసోజు భరత్ బాబు, సర్జికల్ గ్యాస్ట్రో సీనియర్ వైద్యులు డాక్టర్ బసవయ్య చౌదరి, అనస్తీషియా వైద్యులు డాక్టర్ కుసువరాజు రవి, యూరాలజిస్ట్ వైద్యులు డాక్టర్ జీవన్ కుమార్, శస్త్ర చికిత్స వైద్యులు డాక్టర్ హేమంత్ లు మాట్లాడారు. కోదాడకు చెందిన షేక్ నజీమా (40) అనారోగ్యంతో బాధపడుతూ.. హైదరాబాద్ ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో 11 రోజులుగా ఉండి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స చేస్తామని ఆపరేషన్ థియేటర్ లోకి తీసుకెళ్లి పొట్ట భాగంలో ఓపెన్ చేసి పేగులు, గర్భసంచి, మూత్ర నాళాలు గడ్డలతో అతుక్కుని ఉన్నాయి. ఆపరేషన్ చేస్తే పెద్ద ప్రాణానికి ప్రమాదమని కుట్లువేసి కోదాడకు పంపారని తెలిపారు. ఆరోగ్యం బాగా క్షీణించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను ఖమ్మం ప్రశాంతి ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు అన్ని పరీక్షలు నిర్వహించి పేషెంట్ కు అన్ని రకాలుగా ధైర్యం చెప్పి కొన్ని రోజులు పరిశీలనలో ఉంచి సుమారు 6 గంటల పాటు శ్రమించి అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి 10రోజులు ఐసీయూలో 24గంటలు అబ్జర్వేషన్ లో ఉంచి, ఏ ప్రాబ్లం రాకుండా ఇటు వైద్యులు, సిబ్బంది నజీమా ప్రాణాలు కాపాడడానికి ఎంతో శ్రమించి 11వ రోజున డిశ్చార్జ్ చేస్తున్నామని తెలిపారు. ఇది అత్యంత అరుదైన శస్త్ర చికిత్స అన్నారు. ఖమ్మంలో హైదరాబాద్, విజయవాడ లాంటి కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా సామాన్య ప్రజలకు అత్యంత ఖరీదైన వైద్యాన్ని కూడా అతి తక్కువకు చేసి ప్రాణాలను కాపాడుతున్నామని వైద్యులు స్పష్టం చేశారు. కార్పొరేట్ పేరుతో సుదీర్ఘ ప్రాంతాలకు తరలివెల్లి ఆందోళన చెందవద్దని, ఖమ్మంలోని మెరుగైన అన్ని విభాగాలు, క్రిటికల్ కేర్ కు సంబంధించి వైద్యం ప్రశాంతిలో అందుబాటులో ఉందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు వరంగల్, నల్గొండ, కృష్ణ జిల్లాలతో పాటు ఇతర జిల్లాలకు సంబంధించిన ప్రజలు వైద్యం కోసం ప్రశాంతి హాస్పిటల్ లను ఆశ్రయిస్తున్నారని, వారి ప్రాణాలను కాపాడే భాద్యత ప్రశాంతి హాస్పిటల్ ది అన్నారు. విలేకరుల సమావేశంలో ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మేనేజ్మెంట్ చింతోజు మధుసూదన్, సిబ్బంది బీరుబాబు, శివ, నరేష్, ప్రదీప్, పేషెంట్ నజీమా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

